సేవా నిలయాలు



- సచివాలయాలతో ప్రజల ముంగిటకే పాలన
- అందుబాటులో 12 శాఖల సిబ్బంది
- రూ.7.50 కోట్లతో 21 సచివాలయాల నిర్మాణాలు



మాది గంటవానిపాలెం గ్రామం, మునగపాక మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరం ఉంటుంది. మా గ్రామస్తులకు ఎటువంటి పనులు కావాలన్నా మండల కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. నేడు జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఏర్పాటు చేసిన సచివాలయాల ద్వారా మేలు జరుగుతుంది. అధికారులు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. సకాలంలో ధ్రువపత్రాలు అందుతున్నాయి. ఇతరత్రా సేవలు సత్వరం అందుతున్నాయి రోజుల తరబడి నిరీక్షించే పని లేదు. వలంటీర్ల ద్వారా సచివాలయ సేవలు సకాలంలో అందుతున్నాయి.

– బొండా కన్నబాబు, పాలసంఘం అధ్యక్షుడు, గంటవానిపాలెం



నా పేరు చొప్పా రేష్మ, మాది మంగళవరపుపేట గ్రామం. నేను 8వ తరగతి చదువుకుంటున్నాను. నాకు అవసరమయ్యే కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసిన కొద్ది సమయంలోనే న్యాయం జరిగింది. ఇలాంటి వ్యవస్థలు ఉండడం ద్వారా సకాలంలో సేవలందే వీలుంటుంది. ప్రజలు కూడా తమకు అవసరమయ్యే పనుల కోసం మండల కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా సచివాలయం ద్వారా సేవలు పొందే అవకాశం ఉంది.

– చొప్పా రేష్మ, విద్యార్థిని, మంగళవరపుపేట


సచివాలయంలో వేలిముద్ర సేకరిస్తున్న సిబ్బంది

మునగపాక : జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరేలా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తుంది. రేషన్ కార్డు మొదలు కొని పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా ఈ వ్యవస్థ దోహదపడుతుంది. గతంలో ఏ పని కావాలన్నా ప్రజలు సుదూరాన ఉన్న మండల కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. అటువంటి అవస్థలకు చెక్ పెటేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సచివాలయాలను గ్రామ స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా నేడు అడుగులు పడుతున్నాయి.

టైప్ 1, టైప్–2 భవనాలు

ప్రజలకు సకాలంలో సత్వర సేవలే లక్ష్యంగా ప్రతి రెండువేల జనాభాకు ఒక సచివాలయం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందుకోసం కోట్లాది రూపాయలు వెచ్చించి పరిపాలనా పరమైన ఇబ్బందులు లేకుండా తగు భవనాలు నిర్మించారు. టైప్–1 భవన నిర్మాణాలకు రూ.48 లక్షలు, టైప్–2 భవనాలకు రూ.25లక్షల వంతున నిధులు మంజూరు చేస్తున్నారు. 12 మంది సిబ్బంది పలు శాఖలకు సంబంధించి సేవలందించేలా వ్యవస్థను కట్టుదిట్టం చేశారు. వలంటీర్ల సహకారంతో ప్రజలకు అవసరమయ్యే సేవలను సకాలంలో అందిస్తున్నారు.


తిమ్మరాజుపేట సచివాలయంలో ఆధార్ సేవలు పొందుతున్న దృశ్యం


మునగపాక సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

మండలం - మునగపాక	
పంచాయతీలు	26
సచివాలయాలు	21
పూర్తయినవి	18
నిర్మాణంలో ఉన్న భవనాలు	3
ఒక్కొక్క సచివాలయానికి ఖర్చు	రూ.25 లక్షలు - రూ.48లక్షలు
సచివాలయ భవన నిర్మాణాలకు మొత్తం కేటాయింపు	రూ.7.50 కోట్లు
సచివాలయ సిబ్బంది	252
వలంటీర్లు	346 మంది

సేవలిలా..

- విద్యార్థులకు అవసరమయ్యే పలురకాల ధ్రువీకరణ పత్రాలు
- ప్రజలు ఇంటివద్ద నుంచే దరఖాస్తు చేసుకునేలా గ్రామ సచివాలయాల వెబ్‌సైట్‌ను అందుబాటులో ఉంచారు.
- గ్రామ సచివాలయాల ద్వారా 520 రకాల సేవలు
- దరఖాస్తు చేసుకున్న పది రోజుల్లోగా అర్హులకు బియ్యం కార్డులతో పాటు పింఛన్‌లు, ఆరోగ్య శ్రీ కార్డులు
- మ్యుటేషన్లు,సదరం దరఖాస్తులు,రేషన్‌కార్డుల నమోదు,టైటిల్ డీడ్,విద్యుత్ కనెక్షన్‌లకు సంబంధించిన కేటగిరీలో మార్పులు, పోలీసు వెరిఫికేషన్, అడంగల్, ఆధార్ కార్డులు, కౌలురైతులకు గుర్తింపు కార్డులు, ఇంటి స్థలం, కాపు నేస్తం, చేయూత, ఆసరా, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, వాహనమిత్ర వంటి సేవలు ఒకేచోట అందుతున్నాయి.


తిమ్మరాజుపేట సచివాలయంలో కౌలు రైతుల గుర్తింపు కార్డుల నమోదు

అన్ని సేవలు ఒకేచోట



ప్రజలకు ఏ ప్రభుత్వ సేవలు కావాలన్నా గతంలో మండల కేంద్రాలకు పదే పదే వెళ్లాల్సి వచ్చేది. దీంతో వ్యయ ప్రయాసతో పాటు కాలయాపన ఉండేది. నేడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుణ్యమాని అన్ని సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తుంది. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. సకాలంలో సత్వర సేవలందించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుంది.

– మద్దాల ధనలక్ష్మి, సర్పంచ్. టి.సిరసపల్లి

స్థానికంగానే సమస్యల పరిష్కారం



మాది దళిత కుటుంబం, మెలిపాకలో నివాసం ఉంటున్నాం. 18 కిలోమీటర్ల దూరం నుంచి పలు పనుల కోసం గతంలో మండల కేంద్రానికి వచ్చేవారం. తీరా వచ్చాక అధికారులు అందుబాటులో లేక ఇబ్బందులు పడాల్సి వచ్చేది. నేడు గ్రామ స్థాయిలో సచివాలయాలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజా సమస్యలు స్థానికంగా పరిష్కారమవుతున్నాయి. సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమయ్యే సేవలు త్వరితగతిన పరిష్కరిస్తున్నారు. ఇటువంటి వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– గుంట్ల అప్పారావు, మెలిపాక

క్లుప్తంగా

కైట్స్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవం


విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): కైట్స్, భవానీ విద్యానికేతన్‌లలో గురువారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర సైనిక్ సెల్ కో కన్వీనర్ హనుమంతరావు పతాక దినోత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు. జెండాలు, కార్డులను ప్రజలు కొనుగోలు చేయడం ద్వారా వచ్చే నిధిని రక్షణ సిబ్బంది సంక్షేమానికి ఉపయోగిస్తారని తెలిపారు. కరస్పాండెంట్ చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శభాష్ వలంటీర్


పైడితల్లికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్

మునగపాక : పాటిపల్లి గొల్లపేటకు చెందిన వలంటీర్ చొప్పా పడమటమ్మ తనకు కేటాయించిన 50 గృహాల ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ వస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన కోన పైడితల్లి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అచ్యుతాపురంలో బంధువుల ఇంటివద్ద ఉంటున్నారు. అక్కడకు వెళ్లి డిసెంబర్ నెలకు సంబంధించిన పింఛన్ రూ.2750 నగదును వలంటీర్ పడమటమ్మ అందజేశారు. దీంతో స్థానికులు వలంటీర్‌ను అభినందించారు.

వెదురువాడలో 'వై ఏపీ నీడ్స్ జగన్'


వెదురువాడలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని వెదురువాడలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు దేశంశెట్టి శంకరరావు, కోన లచ్చన్నాయుడు, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కో ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు, రాజాన విజయ్, శ్రీనివాస్ రాజు, అల్లం లక్ష్మి,లాలం వాసు, గొర్లె నూకరాజు, రమేష్‌బాబు, లక్ష్మీ,గంగూలీ శ్రీను, సీర శ్రీను, పుర్రె సన్యాసిరావు, రామజోగి,రాజాన రాజు,పాము లలిత పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కంప్యూటర్ వితరణ


గ్రంథాలయానికి కంప్యూటర్ అందిస్తున్న కంపెనీ ప్రతినిధులు

పాయకరావుపేట : డెక్కన్ ఫైన్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు లక్ష రూపాయలు విలువ గల కంప్యూటర్‌ను పాయకరావుపేట శాఖా గ్రంథాలయానికి గురువారం బహూకరించారు. వారికి గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి వామాల శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. డెక్కన్ కంపెనీ ప్రతినిధి వెంకటపతిరాజును ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ శాలువాతో సత్కరించారు. కేశవరం మాజీ సర్పంచ్ మేడిశెట్టి శ్రీను, సీతారామమూర్తి, జోగారావు పాల్గొన్నారు.

ఇంటి స్థలం కేటాయించండి సారూ..

కోటవురట్ల: అర్హత ఉన్నా తమకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదని కొడవటిపూడి గ్రామానికి చెందిన లబ్ధిదారులు తహసీల్దారు కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులు జగనన్న కాలనీలో ఇంటి స్థలం కోసం ఏడాది క్రితం దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఇళ్లు కూడా మంజూరయ్యాయి. అయితే అధికారులు మాత్రం స్థలం కేటాయించలేదని, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం


నారాయణపురం వద్ద రోడ్డుపై శారద నది వరద నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు


మర్రిపాలెంలో రైతులు, వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- పంటనష్టంతో పాటు పంటల బీమా వర్తించేలా చర్యలు
- ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి : మిచాంగ్ తుపానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. దిమిలి, మర్రిపాలెం, నారాయణపురం, కుమ్మరాపల్లి, మురకాడ , కట్టుబోలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న వరిపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టం వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఏవో సి. సుమంతను ఎమ్మెల్యే ఆదేశించారు. నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పరిహారంతో పాటు వైఎస్సార్ పంటల బీమా వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. శారద నదిపై నేవీ నిర్మించిన వంతెనలకు ఐరన్‌మెస్ ఏర్పాటుతో నదిలో నీటి ప్రవాహం సక్రమంగా జరగక ఏటా పంటలు దెబ్బతింటున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కన్నబాబు జిల్లా కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టిని ఫోన్‌లో కోరారు. అంతకుముందు నారాయణపురం వద్ద యలమంచిలి–గాజువాక బైపాస్ రోడ్డుపై నుంచి శారదనది నీరు ప్రవహించడాన్ని పరిశీలించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్‌రాజు, ఎంపీడీవో కొండలరావు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలు ఘనత సీఎం జగన్‌దే

మునగపాక : ఎన్నికల హామీల అమలు ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు అన్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి పింఛన్‌ను రూ.3వేల వంతున అందజేస్తామన్నారు. నాగవరం సచివాలయ ప్రాంగణంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం ఆయన ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధికి సంబంధించిన డిస్‌ప్లేను ఆవిష్కరించారు. గత చంద్రబాబు పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి జరిగిన మేలును గుర్తించి వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌అచ్చియ్యనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జయలక్ష్మి,జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ దాసరి గౌరీలక్ష్మి అప్పారావు, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్,మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు రమణ, సర్పంచ్‌లు హేమలత, నూకరాజు, దేముడు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, మహిళా నేతలు రమణమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.


నాగవరంలో సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

బోట్లు కోల్పోయిన వారిని ఆదుకుంటాం

ఎమ్మెల్యే బాబూరావు

ఎస్.రాయవరం : వరద తాకిడికి తెప్పలు కోల్పోయిన, దెబ్బతిన్నవారికి నష్టపరిహారం వచ్చేలా చేస్తానని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. బంగారమ్మపాలెం గ్రామంలో బుధవారం రాత్రి వరహానది ఉధృతికి నలుగురు మత్స్యకారుల బోట్లకు సుమారు రూ.16 లక్షల నష్టం వాటిల్లినట్టు ఎమ్మెల్యేకు తెలిపారు. వరద ప్రవాహానికి నది కోతకు గురై బోట్లు కొట్టుకుపోయిన దృశ్యాలను ఎమ్మెల్యే పరిశీలించారు. బోట్లు కోల్పోయిన వారి వివరాలు సమగ్రంగా నమోదు చేసుకుని పరిహారం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

జగనన్నతోనే సమర్థమైన పాలన

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్థంగా అమలు కావాలంటే ఏపీకి జగన్ సీఎంగా ఉండాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఎస్.రాయవరం సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. గ్రామంలో అందించిన సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు నాయకులు సుదీర్ఘంగా ప్రసంగించారు. వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.


బోట్లు కొట్టుకుపోయిన ప్రదేశంలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు


సంక్షేమ డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

కొనసాగుతున్న సహాయక చర్యలు


పాయకరావుపేట : డ్రైనేజీల్లో నీటి నిల్వను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది


నీట మునిగిన వీవర్స్ కాలనీలో రెండో రోజు పరిస్థితిని సమీక్షిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ముకుందరాజుపేటలో వీధుల్లో వరద సహాయక చర్యలు చేయిస్తున్న సర్పంచ్ శ్రీను

నక్కపల్లి : మిచాంగ్ తుపాను ప్రభావంతో నక్కపల్లిలో నీట మునిగిన వీవర్స్‌కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీలో సాధారణ పరిస్థితి నెలకొంది. కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీల ఆధ్వర్యంలో వరద సహాయక చర్యలు చేపట్టారు. పొక్లెయిన్ సాయంతో వీధుల్లోను, ఇళ్లల్లోకి పెద్ద ఎత్తున చేరిన వరదనీటిని తొలగించారు. నేతన్నలు మగ్గాల్లోకి చేరిన వరద నీటి నుంచి ముడుగుసరుకును తీసి ఆరబెడుతున్నారు. తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఈ రెండు కాలనీలను సందర్శించి సహాయక చర్యలను సమీక్షించారు. కాలనీలో క్లోరినేషన్ చేయించారు. బ్లీచింగ్ ఫినాయిల్ చల్లించారు. మండలంలో జరిగిన నష్టం పై పూర్తి నివేదిక వచ్చిన తర్వాత జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు. గ్రామాల్లో నీట మునిగిన వరిపొలాలను వ్యవసాయాధికారులు సందర్శిస్తున్నారు. పంటను కాపాడుకోవడానికి అవసరమైన సూచనలు చేస్తున్నారు. గ్రామాల్లో తాటాకు ఇళ్లకు ఏమేరకు నష్టం వాటిల్లిందనే విషయంపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. గునిపూడి, వేంపాడు తదితర గ్రామాల్లో వరిపంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని సర్పంచ్ అయినంపూడి చిన పేర్రాజు తెలిపారు. ముకుందరాజుపేటలో బీసీకాలనీతో పాటు, చాలా ప్రాంతాల్లో తాటాకు, పెంకుటిళ్లలోకి వరదనీరు చేరిందని సర్పంచ్ వియ్యపు శ్రీను తెలిపారు. పంచాయతీ కార్మికుల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఉద్దండపురంలో వరద నీరు ఇళ్లల్లోకి చేరడం, వీధి రోడ్లు కోతకు గురవడంతో సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ బచ్చలరాజు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. గొడిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయిందని, సుమారు రూ.రెండు లక్షల నష్టం వాటిల్లిందని ఉపాధ్యాయులు తెలిపారు. సిహెచ్‌ఎల్‌పురంలో ఎస్సీ కాలనీలో ఇళ్లు మునిగిపోయిన వారికి సర్పంచ్ రాజబాబు భోజన సదుపాయం కల్పించారు.

పాయకరావుపేట : తుపాను కారణంగా పట్టణంలో గల ఆయా కాలనీల్లో తుపాను సహాయక పనులు గ్రామ పంచాయతీ అధికారులు చేపట్టారు. గ్రామంలో ప్రతి వార్డులోను డ్రైనేజీలను, పూర్తి స్థాయిలో పూడికతీత తీయిస్తున్నారు. అదే విధంగా వీధుల్లో బ్లీచింగ్ వేయిస్తున్నారు. ఏవిధమైన అంటు వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ అధికారులు చురుగ్గా పారిశుధ్య పనులు చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి జె.చంద్రశేఖర్ పనులు పర్యవేక్షించారు. తుపాను కారణంగా నీట మునిగిన చోట్ల వరి పనలను తీసి కట్టుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.ఆదినారాయణ అన్నారు. మడిలో నీరు బయటకు పోయేలా ఊట కాలువలు వేయాలన్నారు. గోపాలపట్నం, పెంటకోట, గుంటపల్లి, సత్యవరం, నామవరం, అరట్లకోట తదితర గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. లింగాలకాలనీలో వర్షంనీరు, డ్రైనేజీ నీరు కూడా రోడ్ల పైనే ప్రవహించడం వల్ల ఏర్పడిన సమస్యను స్థానిక నాయకులు తాత్కాలికంగా పరిష్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్ పర్యటించారు. నీరు నిల్వ వుండిపోకుండా పొక్లెయిన్‌తో డ్రైనేజీ సమస్య పరిష్కరించారు.


పాయకరావుపేట : వరి పంటలో నీరు పోయే విధంగా ఊట కాలువలు వేస్తున్న రైతులు

మృతుని కుటుంబానికి పరామర్శ


రాము కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

పాయకరావుపేట : నామవరం గ్రామానికి చెందిన ఇసరపు రాము (44) ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు గురువారం పరామర్శించారు. పార్టీ అండగా వుంటుందని ధైర్యం చెప్పారు. పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ పార్వతీ తాతారావు పాల్గొన్నారు.

ముంపులోనే వరిపైరు

మునగపాక: వర్షాలకు తడిసిన వరిపైరును సంరక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారితో పాటు వీఏఏలు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. తిమ్మరాజుపేటలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాండ్రేగుల జగన్ ముంపునకు గురైన వరిపొలాలను పరిశీలించారు. అనకాపల్లి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ రామారావు మెలిపాక, చూచుకొండ, గణపర్తి,తిమ్మరాజుపేట గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. హరిపురం కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసరావు, అనకాపల్లి ఆర్ఏఎర్ఎస్‌కు చెందిన శాస్త్రవేత్త కుమారి మునగపాకలో పలు ప్రాంతాల్లో వరిపైర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు.

రాంబిల్లి : మిచాంగ్ తుపాను కారణంగా వరిపంటకు నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో వరిపంట నీట మునిగింది. మరికొన్ని చోట్ల నేలకొరిగింది. ఏవో సుమంత పర్యవేక్షణలో వ్యవసాయ శాఖ సిబ్బందితో పాటు వలంటీర్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రైతులకు సూచనలు చేస్తున్నారు.


మునగపాకలో వరిపైరును పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి

తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం


ఉప్పవరం పరిధిలో నీట మునిగిన వరి పనలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

అచ్యుతాపురం(అనకాపల్లి): తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని జెడ్పీటీసీ లాలం రాంబాబు అన్నారు. అచ్యుతాపురం మండలంలోని ఉప్పవరం పరిసరాల్లో నీటితో నిండిపోయిన వరి పొలాలను వైఎస్సార్‌సీపీ నేతలు వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. గంగిరెడ్డి రాము,దేశంశెట్టి శంకరరావు, లచ్చన్నాయుడు, పిన్నమరాజు వాసు, నర్మాల కుమార్ పాల్గొన్నారు.

ఉప్పు ద్రావణంతో పంట నష్టానికి చెక్

ఎస్.రాయవరం: నీటమునిగిన పంట పొలాల్లో మొలకువలు పొటిస్తే తడిసిన పంటను కొంతవరకు కాపాడుకోవచ్చని వ్యవసాయశాఖ జేడీ మోహనరావు అన్నారు. పి.ధర్మవరం, వాకపాడు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. నీరు తగ్గిన పొలాల్లో చేనును నిలబెట్టుకుని, ఉప్పు ద్రావణం పిచికారి చేస్తే కొంతరకు నష్టాన్ని తగ్గించుకోవచ్చన్నారు.